
# వేధించిన ప్రశ్న



ఆ ప్రశ్న అలాగునే ఉండిపోయింది! దానికి సమాధానం ఇచ్చే సంఘటనలకోసం కళ్ళూ, ధ్వనులకోసం చెవులూ అడుగడుగునా ఉలికిపడ్డాయి, చాలాకాలం. నిద్రపోతే కలలలో అదే ప్రశ్న— అనేకరూపాలతో.

చివరికి—ఆ నిద్ర కరిగి కలలు నిజమైనాయి. ప్రశ్న విడిపోయింది.

జ్ఞాపకం రెండేళ్లనాటిది. అయినా, విడవదు. అనుక్షణం తలపుకు వచ్చి కళ్లంట నీళ్లు తిరుగుతాయి. చాలాసార్లు అనుకుంటాను— నిజంగానో, అబద్ధంగానో—ఎంత క్రూరుడి కళ్లంట అయినా సరే, కన్నీరు గిర్రున తెప్పించగల శక్తి ఒక్క జ్ఞాపకానికే ఉందేమో నని.

ఆరోజుల్లోనే, ఆ ఏడాదివుటుకే పుస్తకాల ఏజెంటుగా పనిచేశాను. జేబులో డబ్బుతో పాటుగా మెదడులో మరిన్ని అనుభవాలను సైతం

నింపుకుని ఇంటికి రావడం— అదీ దినచర్య.

ఆడుశ్లో పనయింది. ఎండ మనుష్యులను వేయించేస్తున్నది. హోటల్ మెట్లు దిగాను, మొహం తుడుచుకుంటూ. ఆ సందు మళుపులో ఏదో గుంపు. ఎవళ్లో నవ్వులు. ఒక ముసలాయన ధుమధుమలాడుకుంటూ, హోటల్ మెక్కెక్కుతూ, "ఆడపీనుక్కాదూ! వెధవ జన్మ ఎత్తగానే సరిగాదు. సార్థకం జేసుకోవాలి. సిగ్గు లేకపోతే సరి" అంటున్నాడు.

నెమ్మదిగానే, ఆత్రుతగా అడిగాను— "ఏవిటండీ, తాతగారూ, ఆ గొడవ?" అని.

ఆయన నన్నోసారి ఆపాదమస్తకం పరికించి, నవ్వులాంటిది ప్రదర్శించి, "ఏవిటో లెద్దురూ.

# వేధించిన ప్రశ్న

ఆ చివర వీధుల్లో ఉండే దెవర్తో తాగి, ఆ పేవ్‌మెంట్ మీద పడింది. సిగ్గు లేని పీనుగులకి చెప్పేవాడెవడూ? ఛీ!" అన్నాడు.

ఆకలిగా ఉందిగావును— ఆవురావురుమంటూ లోపలికి వెళ్లిపోయాడు ఆయన.

'*ఈ జనం అంతా మహానందంగా, వింతగా అది చూస్తున్నారు గావును. పాపం! ఆడది అనగానే ఛీ! అంటూనే అందరికళ్లూ ఓరగా అటే తిరుగుతాయి.*'

ఇది ఆత్మగతం. పైకంటే ఏమన్నో ఆయన. గుంపు కొంత తగ్గగానే అటుగా వెళ్లాను.

ఎవరో ఒకావె, ఒరిగి ఉంది. నోటినిండా తాంబూలం, బుగ్గల్లో ఎరుపు, కళ్ళు సగం మూసుకున్నాయి, గుండెలు ఒకచేత్తో పట్టుకు వణుకుతున్నది. కళ్లల్లోంచి నిషా రెప్పలచుట్టూ జారింది.

"తీసుకు పొమ్మనండి . వెధవ పీనుగుని."

"తాగి పడిపోయిందిటోయ్ ఆడది—ఛీ! ఛీ!"

"పోలీసు వారు......"


"ఛవ్. అడక్కు. నీకెందుకూ? నడుపోదాం."

ఎవరో ఇంకొకావె అటు వచ్చి, మోట రసికత ప్రదర్శించి, మరికొన్ని తిట్లుపడి ఆ పడిపోయి




# తల్లీ, బిడ్డా కులాసాగావున్నారు...

కల్జానా-డి వాడడంవల్ల. గర్భవతిగా ఉన్నప్పుడుతల్లి శరీరంలో కాల్షియం కావలసినంతగా ఉండదు... శిశువు యెముకలకు, చిన్నిగోళ్ళకు తల్లిలోనుంచే కాల్షియం అందుతుంది... అందువల్ల ఆమెలో కాల్షియం తక్కువవుతుంది. ఆమెకూ, శిశువుకూ తగినంతమొత్తం కాల్షియం వుండేలా యీ తెలివిగలతల్లి కల్జానా-డి విటమిన్ బలంతో కూడిన కాల్షియం పుచ్చుకుంది. కల్జానా-డి ఎన్నో సంవత్సరాలుగా కాల్షియంలోపంసరిదిద్దడానికి అతి చక్కని మందుగా నిరూపించబడింది. అందరి ఆమోదాన్ని పొందింది. కల్జానా-డి వాడి తల్లీబిడ్డా కులాసాగావున్నారు.




# కల్జానా-డి

## విటమిన్‌తో బలవర్ధకమైన కాల్షియం

కాబోయే తల్లులకు, పిల్లల్ని పెంచేతల్లులకు, పెరిగే శిశువులకు

SR.KD.59 TEL.

*నిరిరా మోకాలు అడ్డేవారే ఈ లోకంలో అధికంగా ఉంటారు. చిత్రమే, మరి. కోరకనే లభించినది సంతృప్తి పరచలేదు. కోరినది గగన కుసుమం అవుతుంది; అసంతృప్తి కలుగజేస్తుంది. సమాధానపడడం దుస్తరం.*

నామెను రిక్షాలో వేసుకుతీసుకుపోయింది. జనాంతికంగా అనేక కంఠాలు. ఆనాడు ఎదురు తిరిగింది మెదడులో మిణుకుమిణుకనే నా ప్రశ్న. ఆమెను చూస్తే జాలివేసింది. అలా అని నలుగుర్లో అంటే నా పరపతి?

అప్పుడు—

'ఇష్— నోరు ముయ్యి. కావాలంటే లోపల అనుకో. కాకపోతే ఒక్కడివీ అనుకో. రాత్రి అనుకో. పగలు బావుండదు, నాయనా. లౌక్యం కాస్తయినా....' అనే సమాధానంతో మందలింపు.

ఆనాటి సంఘటనతో, ఆ క్షణంతో, ఆ ప్రశ్న మండడం ప్రారంభించింది నాలో. ఆ తాగి పడిపోయి నామెను చూశాను. గొప్ప అందం. కాలికింద పడి నలిగే గులాబి పూలు జ్ఞాపకం వచ్చాయి. నలిగి నాశనమైనా, ఆ నాజూకైన పరిమళంలాగే అందమూను. నా చేతిలో బాగ్ నరాల్ని దిగలాగుతున్నది.

"ఏమోయ్ శాయీ— నిన్నే?"

ఉలికిపడి వెనక్కు తిరిగాను. మా సారధిగారు. చటుక్కున నా ప్రశ్నలన్నీ, నా అనుమానాలన్నీ— ఆయన చుట్టూ గూడు కట్టాయి. హోటల్లోకి తీసుకు వెళ్లాను. ఏవేవో కబుర్లు దొర్లాయి.

"సారధిగారూ, ఇందాకా చూశారా, ఆమెని?" అడిగాను.

"ఎవరూ? ఆ పడిపోయిన నిర్మలనా?"

"నిర్మలా ఆమె పేరు? మీకు పరిచయం గాబోలును!" చిన్నగా నవ్వాను.

నా ఆదర్శాల పొరలకిందనుంచి అవహేళన, ఎంత వదుల్చుకున్నా వదలని నీడ. సారధిగారూ అంతకంటె గంభీరంగా నవ్వి, "వృత్తిరీత్యాకంటే బంధుత్వం. ఆమె నాకు కొద్దిగా దూరపు చుట్టం?" అన్నారు.

"ఏమిటీ, మీకు చుట్టమా? మీకు! నిజం!"

ఆశ్చర్యపడ్డాను నేను, రెండు విధాల. ఒకటి— ఇద్దరి స్థితిగతులనుబట్టి. రెండు— ఆమె ఆ నీచస్థితిలో ఉన్నా తన చుట్టం అని చెప్పగలిగిన ధీమాకు, నిశ్చలంగా ఉన్న నీళ్లలో రాయి వేసినట్టుగా ఆమెమీద ఏర్పడే అభిప్రాయం చెదురుతున్నది నాకు.

"అవును. చాలాకాలం క్రితమే పెళ్లయింది ఆమెకు. మొగుడు కూడా కాపరానికొచ్చాడు."

నేను ఫక్కున నవ్వాను.

"ఏమిటండోయ్! మొగుడు కాపరానికి రావడం!"

ఆయనా నవ్వారు.

"అదే. ఇల్లరికం అన్నమాట. సరే. స్థలం మారడంతో పరస్పర అధికారాలు మారాయి. అంటే ఆమె చెప్పుచేతల్లోకి అతను వచ్చాడు."

"బావుంది."

"అతనంటే విపరీతమైన ప్రేమ, దానికి. ఏదో ఆ ఊళ్లోనే కంపెనీలో ఉద్యోగంకూడా చేసేవాడు. అడుగు కదిపితే అతన్ని పర్సు తియ్యనిచ్చేది కాదు. అతనేం డబ్బున్నవాడు కాదు. ఎవళ్లూ లేరు కూడా. బీదవాడైనా సరే ఇష్టపడి చేసుకుంది. అతనితో స్థిరపడింది."

"అయితే....."

"ఉండు. నీ ప్రశ్న నాకు తెలును. అతనిమీద చాలా ప్రేమ అని చెప్పానుగా? దానికి అవధులు లేవు. మాటిమాటికీ అతను డబ్బు తియ్యబోతే 'ఊరుకుందురూ మహా— డబ్బున్నట్టు' అని వేళాకోళంగా నవ్వేసేది. అతను కూడా పెద్ద పట్టించుకునేవాడూ కాదు. నవ్వేసేవాడు. నాకెలా తెలు సంటావా? వాళ్లమ్మ బతికున్నంత కాలం అక్కడికి తరుచు చూడ్డానికి వెళ్ళేవాణ్ణి. అది నాకు చెల్లెలి వరస."

"బాగానే ఉంది" అన్నాను నేను.

సారధిగా రందుకున్నారు.

"బాగా నే ఏం ఖర్మ! బాగా ఉంది. ఒకనాడు హఠాత్తుగా కనిపించలేదు. ఆరా తియ్యగా కొంత డబ్బున్నూ కనపడలేదు. కంపెనీలో కనుక్కుంటే రెన్నాళ్ల క్రితమే రాజీనామా యిచ్చి వెంచేశాడని తెలిసింది."

అలాగే కూచున్నాను, సారధిగారు చెప్పేది వింటూ. తుదా, మొదలూ ఒక్కలాగే కనపడుతున్నవి.

"సరా? అదలా జరిగిందా? ఇక్కడ దీనికి మతోయింది. వెతికింది. వెతికించింది. ఆ వెతికిన వాళ్లలో నేనొకణ్ణి.

"పేపర్లో వెయ్యలేదు. పోలీసు రిపోర్టు అంతకన్నా యివ్వలేదు. అరెస్టు శేస్తారని భయంతో ఊరుకుంది. ఆ తల్లి బతికున్నంత కాలం ఎలా ఉందో ఊరుకుంది. ఆవిడ హరీమనగానే దీని బతుకు తెల్లారింది. ఏం! చాలా ఎమోషనల్. డబ్బు కొద్దిగా మిగిలింది. ఓ పదిపన్నెండు వేలు మాత్రం. 'దాహం' ఎక్కువ. కనిపించే ప్రతి మగవాణ్ణీ పీల్చేయాలన్నట్టు చూసేది. జీవితానికి ఒక కేంద్రం లేదు. సాగింది అలాగ. ఎవరో ముసల్మానుతో పరిచయం. కొన్నాళ్లు మద్రాసు, తరవాత విశాఖ, మళ్లీ పతనం, ఇంకొకడు, చివరికి శ్మశానంలో అందమైన పువ్వులా తయారైంది."

"అయితే అతని గురించేమీ తెలీలేదా? ఇంతకీ అతని పేరెవరు?"

"ఫణి అంటారు. ఇప్పటివరకూ చెప్పింది ఆరునెల్ల క్రితం సంగతి. తరవాత తెలిసింది యేమిటంటే ఎవరో మిత్రుడు బి. ఎ. ఫైనల్ ఎంత కాలానికీ పాసవకపోవడంచూసి, విసుగెత్తి ఈ ఉదారుడుఅతనిస్థానే పరీక్షలు వ్రాసేశాడుట. తెలిసింది. పట్టుబడ్డాడు. యూనివర్సిటీదాకా వెళ్లింది. డిగ్రీ కాన్సెల్‌చేసి పడేశారు. ఈ ఫణి మహానుభావుడికి బతుకు నాశనమైందా? తెలివైన వాడే. సమర్థుడే. కాని, ఏం లాభం? చూడు, దరిద్రపు పీనుగుల్ని హఠాత్తుగా ఉన్నతపీఠం యెక్కిస్తే, ఉక్కిరిబిక్కిరై ఒళ్లు పొగరెక్కి, చివరికి పట్టేగతి...."

"కాదేమో అనుకుంటా. ఆ పతనానికి అతన్ని ఉన్నత స్థానం ఎక్కించడం కారణం కాదనుకుంటా" అన్నాను నేను.

సారధిగారు ఆశ్చర్యపడ్డారు లాగుంది, ఇంత విని ఇలా అన్నా నేమిటా అని. కొద్దిగా ఇదయినట్టు కనిపించారు. కాని, అడిగారు—

"మరి?"

"ఆమె ప్రవర్తన...." ఏదో చెప్పబొయ్యా. కాని ఆ చెప్పబోయిందేమిటో మీరు ఊహించగలరు. అది మనస్తత్వానికి సంబంధించింది. ఆయనా అదే తెలుసుకున్నట్టున్నారు.

"ఒక్కనాటికి కాదు. అది వీణ్ణి తలకెక్కించుకుందికాని ఒక్కనాడూ అగౌరవపరచలేదు. వీడి బతుక్కి, గాలికి యెగిరిపోవాల్సిన వాణ్ణి పెళ్లి చేసుకుని మహారాజభోగాలు ఇస్తోంటే, ఒళ్లు కొవ్వెక్కికాకపోతే, కదలాల్సిన అవసరం ఏంవచ్చింది చెప్పు? దాని బతుకుతీశాడా? నువ్వేదో యెరిగి ఉన్నట్టు వాడిచేతల్ని సమర్థిస్తావు!"

సారధిగారితో వాదించి లాభం లేదనిపించింది. ఒకవేళ వాదించినా, అది అంతంలేని సమాంతర రేఖలుగా సాగుతుంది. తెలివిగా తెగగొట్టి ఊరుకోవడం మంచిదనిపించింది. చివరి ప్రశ్నగా అడిగాను—

"తరవాత దశల్లో ఎప్పుడన్నా ఆమెతో మాట్లాడారా?"

"లేదు. గుమ్మం తొక్కలేదు."

"ఏం?"

"తాహతుకి తగ్గ స్థితి అయితేగాని నామనస్సు అంగీకరించదు."

"ఆహా!" అని ఊరుకున్నాను.

కొంచెంసేపు మాట్లాడక అలాగే కూచున్నాం. సారధిగారే అన్నారు: "వస్తానోయ్, మరి. ఈ ఊళ్లోనే అమ్మాయి అత్తవారు ఉన్నారు. పిల్లదాన్ని పురిటికి తీసుకువెళదామని వచ్చాను. ఉంటావా ఇంకా?"

"ఉండను, వెళ్లిపోవాలి. అయితే ఆ నిర్మలది అసలే ప్రాంతం?"

"చాలాదూరం. నెల్లూరు ప్రాంతం. ఈ ఊరు జేరినట్టు ఇందాకటి వరకూ నాకూ తెలియదు. చివరికి అధోగతి పాలైంది. పాపం! నీకంత జాలిగా ఉంటే ఆ చివర ఎక్కడో ఉంటోందిట. వెళ్లి పలకరించు. సంతోషిస్తుంది."

ఆశ్చర్యపడ్డాను సారధిగారి ధోరణికి. ఎంత

శ్రీకాంత్ శర్మ

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చందాదారులకు
విజ్ఞప్తి!

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కొరకు చందా పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము:

1. చందా పంపేటప్పుడు మనిఆర్డర్ కూపనులో కాని, ఉత్తరంలో కాని తమకు ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక పంపాలని స్పష్టంగా వ్రాయాలి.

2. పాత చందాదారులు తమ చందా సంఖ్య ఉదాహరించాలి.

3. ఎంతకాలం పంపవలసినది స్పష్టంగా వ్రాయాలి.

4 గ్రామం పేరు, పోస్ట్ ఆఫీసు, ఏఊరుమీదుగా పంపవలసినది (అవసరమైన సందర్భాలలో), తాలూకా, జిల్లా మున్నగు వివరాలు అన్నీ స్పష్టంగా వ్రాయాలి.

5. చందా మొత్తం 'మేనేజర్, ఆంధ్రప్రభ లిమిటెడ్, విసెంటురోడ్డు, గాంధీనగర్, విజయవాడ 3' చిరునామాకు పంపాలి.

సాలుచందారు.15-60న.పై
6 నెలలకు రు. 7-80 న.పై.
3 నెలలకు రు. 3-90 న.పై.

సదా చందాదారుల సహకారం అర్థిస్తున్నాము.

మేనేజరు.

అలసత్వానికి
అదనుకాదు
ఆచరణ కావాలి
జాతీయ రక్షణకు
మీ విధిని
నిర్వర్తించండి

# వేధించిన ప్రశ్న

లౌక్యపు పొరలలోకి కుక్కినా ఒక్కొక్కసారి అంతర్లీనంగా మసలే అసలు సుహృద్భావాలు పైకి పెరుమక పడక మానవేమో!

అవ్యవధానంగా అన్నాను: "తప్పకుండా. అదే చెయ్యాల్లనుకుంటున్నా."

సారధిగారు వెళ్ళిపోయారు మామూలుగానే. లౌక్యలని చెప్పానుగా?

• • •

బాగ్ తీసుకుని బస్‌స్టాండ్ వైపు నడుస్తున్నాను. ఎవరో రిక్షావాలా వచ్చి "కావాలా,బాబూ" అన్నాడు. నడుస్తుంటే వచ్చే ఊహలు త్వర త్వరగా చెదరడం ఇష్టంలేక వద్దన్నాను. నడుస్తున్నాను. నిర్మల జ్ఞాపకం వచ్చింది.భర్తంటే చాలా యిష్టం. డబ్బు అసలు అతని జేబులోంచి తియ్యనివ్వదు. 'డబ్బున్నట్టు! వూరుకుందురూ' అని నవ్వుతుంది. నిజంగా అదంతా ప్రేమ మయంగా అన్నదే! అతనిఎడ గొప్ప కృతజ్ఞతతో మనస్సు నిండిపోయి, స్వపరభేదం లేనంతగా మనస్సు ఆతవిమయం చేసుకుంది.

తనమీదిది ఇష్టంకొద్దీ ఆమెచేసే ప్రతి నిర్వచనాన్నీ, చేసే ఖర్చునూ, నడిచే ప్రతినడతనూ అతను తన 'తక్కువ తనపు' కొలతలోకి తీసుకుని, పైకి సీరియస్ కాకపోయినా లోపల్లోపల మనస్సుల మధ్య గోడకట్టాడు. ఇంక ఆమె కనిపించదు. హృదయౌన్నత్యంకనిపించదు.ఎంతసేపూఊహించుకునే ఎక్కువ తక్కువల ఎత్తుపల్లాలు. ఆమె తన ప్రవర్తనను "సహజమైన ప్రేమను వ్యక్తం చెయ్యడం"గా భావించింది. అతను దాన్నే తనను "హీనపరచడం"గా అనుకున్నాడు. ఫలితం— అక్కడే సమన్వయం కుదరక గొప్ప అందం నాశనమైంది.

బస్సు హారన్లూ, రిక్షా మువ్వలూ, కదిలే జనం, సోడా చప్పుడు. "శాంబాబూ—" ఆగి వెనక్కు తిరిగాను. మా మహంతి వస్తున్నాడు ఏవో పుస్తకాలు పట్టుకుని. "హలో! మహన్! ఇక్కడ ఉంటున్నావా! బి యస్సీ క్లాసు వచ్చిందని విన్నాను యేడాది క్రితం. ఎమ్మెస్సీ అనుకుంటా. గుడ్" అన్నాను.

"శాంబా, అంతఅదృష్టం కూడారా బాబూ! బి ఎ.డి అయి ఈ ఊళ్ళో సైన్సు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా. ఓ పదిహేను రోజులే అయిందిలే వచ్చి జాయిన్ అయి. సరేగాని, ఈ ఊరు వచ్చి మా యింటికి రాకుండా వెళ్ళిపోతున్నావన్నమాట. అలాగే ఉంటుందిలే."

"ఆగు ఆగు. నువ్విక్కడ ఉన్నట్లు ఇప్పుడేగా చూస్తా—"

"పోనీ, నా శుభలేఖ అందనట్టు! అబ్బో, తెలీనట్టు!"

"శుభలేఖేమిటి! వారంనించి నేను ఊళ్ళో లేనే! పెళ్ళేమి!"నవ్వాను.

"మై గాడ్. నాకు కాదు. అయితే నీకు తెలిదన్నమాట! దా మరి యింటికి పోదాం. సుమనకి పెళ్ళి. అదన్నమాట శుభలేఖ!"

"ఎవరట — అదే — పెళ్ళికొడుకు?"

"ఎమ్మెస్సీ పాసయ్యాడు. బాగానే ఉంటాడు. సుమనని చూడగానే, దాన్నితప్ప చేసుకోనన్నాడట. కొద్దిగా కట్నం. యామైతేనే సుమన అదృష్టవంతురాలు." పెద్ద బరువు దిగిపోయినట్టు నిట్టూర్చాడు.

"అదృష్టవంతురాలే!"

సుమన—మహంతి చెల్లెలు—నాకు కొత్తకాదు. వాడూ, నేనూ కలిసి చదివేటప్పుడు గోను వేసుకుంటూ ఉండేది. అన్నా అంటుంది నన్ను.

వెళ్ళాను. ఇల్లు ఒకమోస్తరుగా ఉంది. చుట్టాలూ, జనం, యింటినిండా. సుమన చాలా మారింది. అంటే పెద్దదయింది. కొందరు మారి పెద్దవాళ్ళవుతారు. మరికొందరు పెద్దవాళ్ళ మయ్యాంగదా అని మారతారు. ఈ రెండో రకం మార్పు సుమనది. మహంతికి పినతండ్రి ఒకడు ఉన్నాడు. ఆయనే పెళ్ళి పనులన్నీ చూస్తున్నాడు.

ఆ రోజు వచ్చింది— ఆ క్షణం వస్తున్నది. చటుక్కున స్ఫురించింది: పరిచిన బరఖాలమీద మట్టిలోపడి చెదిరే చేమంతిపూల రేకుల్ని తొక్కుకుంటూ లోపలికి వెళ్ళాను, సుమన ఉన్నచోటికి.

అంతకుముందే పెళ్ళికొడుకు ముందు తిరిగాను. కళ్ళు తిరిగాయి. ఒక్కర్తే కూచుంది సుమన. తలుపు దగ్గరసా వేసిఉంది.

మహంతి, నేను కూడా వెళ్ళాం.

"రా, అన్నా" అంది— పెళ్ళివేషంలో, చిత్రంగా సుమన.

ప్రపంచంలో అతి చిత్రంగా మార్పుచెంది, ఒక్కసారి మినుకుమని ఎంతో అందంగా కనపడే వస్తువు ఏదంటే—స్త్రీ అన బుద్ధేస్తుంది నాకు.

"ఓ యనగ, ఒ హో హో యనగ బోయవాండ్రు
తోట పొలిమేర కాలువ తొనకె విదుర"

అన్నాను నవ్వుతూ.

"ఎవరిది ఆ పద్యం?" మహంతి అడిగాడు.

"కృష్ణశాస్త్రిగారి 'పల్లకి'లో పెళ్ళి కూతురు."

"ఎంత గొప్ప కవిత్వం! పల్లకి— పెళ్ళి కూతురు— అత్తవారింటికి వెళ్ళడం— ఆ వాతావరణం— ఎంత బావుంది!" మహంతి అదే మళ్ళీ మళ్ళీ అనుకుంటున్నాడు.

"నిజమేలే. పెళ్ళి అందాల్ని చూడడంకన్న అలాంటి గొప్ప కవిత్వాల్లో చదువుకు ఆనందించడానికే బావుంటుంది" అన్నాను.

"అవును గాని, సుమనా, నువ్వు పెళ్ళాడేది అతన్నా, అతని డిగ్రీనా?" మళ్ళీ నేనే అన్నాను, సుమన వెనకటి. పెంకితనం జ్ఞాపకం వచ్చి.

ఇంకో ఆడదైతే తప్పక బాధపడుతుందని తెలుసు.

"హాయి అన్నా—" అని ఫక్కున నవ్వి ఊరుకుంది, ఏ కళనుందో. లేకపోతే తిరగబడి కొడుతుం దసలు. అదంతా నేర్చుకున్న పెద్ద తనం. క్షమించాలి— పెద్దతనం నేర్పిన సిగ్గు. తలవంచుకుంది.

మహంతిని ఎవళ్లో బయటినుంచి పిలి చారు. వెళ్లాడు. సుమన తలెత్తింది. కళ్లలో నీళ్లు. నేను నివ్వెరపడ్డాను. జాలివేసింది. బాధ పెట్టానని భయపడి, "క్షమించవే. ఊరికే అన్నాను" అన్నాను. కన్నీళ్లమధ్యనుంచి నవ్వ బోయింది.

చుట్టూ చూస్తున్నాను. ఓ వారగా టేబిల్ అద్దం— తల దువ్వుకునే సామగ్రి— తెంపి పోసిన చేమంతిపూల వాడిన దండలూ—ఒకటి రెండు కాటుక మరకల రుమాళ్లు— తెల్ల తెల్లగా చెదిరిన పౌడరూ— తల పిన్నులూ— అన్నిటి మధ్యనా ఏదో కవరు— కవి కనపడకండా చట్టున అందుకున్నాను.

"అన్నా! తియ్యద్దు. తియ్యద్దన్నాను. అంతే. ఒట్టు" అంది.

"నువ్వే చూపించు. వద్దు. చెప్పు, పోనీ. ఏం ఫరవాలేదు. పోనీ వినవీ. నేనేం చేయలేకపోయినా సరే. ఏమే, నీ కీ పెళ్లి ఇష్టంలేదా?"

సుమన కొంచెం తేరుకుంది. నెమ్మదిగా మాట్లాడుతున్నది.

"ఇందాకా నువ్వడిగావు చూశావా, అతని డిగ్రీవా, అతన్నా అని. చెప్పమంటావా? నా ప్రత్యేకత లేదు. బాబాయి యిష్టపడ్డది అతని డిగ్రీని. ఆ ఎమ్మెస్సీ ఇష్టపడ్డది నన్ను. పెళ్లి చేయించేది పురోహితుడు. చూసేవాళ్లంతా మీరు. ఇంక అన్నా, నా ప్రాధాన్యం ఏం ఉంది?"

అప్రయత్నంగా కళ్లు తుడుచుకున్నాను.

"ఏం? అలా అయావేం, అన్నయ్యా? ఒక్కటి చెప్పనా? మా మహంతిని పేరుపెట్టి పిలవ బుద్ధేస్తుంది. నిన్ను అన్న అనబుద్ధేస్తుంది. ఈ సంబంధాలకు అర్థం లేనట్టు కనిపిస్తుంది గాని, ఏమో! అసలు నిజంగా మన సొంత బంధువు లంతా పూర్వజన్మలంటూ ఉంటే అప్పటి శత్రు త్వం తీర్చుకోవడంకోసం మనకు బంధువులవుతా రేమోనని నా అనుమానం. నిజంగా, గొప్పగా మనన్ను కలిసిన వాళ్లంతా మిత్రులై దూరంగా ఉండిపోతారు. వాళ్లకు ఎంత దగ్గరగా వెళ్లదా మన్నా వీళ్లంతా వెనక్కు లాగుతారు విచిత్రం సుమా!"

"సుమనా, నీ గుండెలు చాలా లోతు సుమా! నా అభిప్రాయాల్ని మాటల్లో పెట్టగలిగావు నువ్వు— చిన్నదానివైనా."

"అబ్బే! ఏం లేదు అన్నా. గొప్ప బాధ మన స్సుని పగలగొడితే, ఆ వెనక నున్న నిజాలు వాటంతట అవే బయటపడతాయి. గొప్ప బాధ లోంచి నిజం చాలా వాడిగా వస్తుంది. అప్పుడే అది ప్రతిభ అవుతుంది."

"చాలు సుమనా. 'జీనియస్' అన్నదానికి మంచి వ్యాఖ్యానం విన్నాను. ఆ కవరు ఏమిటో చెప్పవా?"

"వద్దు. ఆదేం లేదు. క్షమించి, అడగవద్దు."

ఇంక వేధించదలుచుకోలేదు. ఇంతలో మహంతి వచ్చాడు. సుమనకు ఏదో చెప్పాడు. నన్ను రమ్మ న్నాడు. వెళ్లాను.

• • •

పెళ్లవుతున్నది. సుమన నవ్వుకుంటున్నది. టక్కున స్ఫురించింది. ఆహూతుల మధ్యనుంచి లేచాను.

సుమన గదిలోకి వెళ్లి వెతికాను—టేబిల్ పైన, సొరుగులలోను. ఏదో పాపం చేస్తున్నట్టు అనుకున్నాను.

చీర మడతల్లో దొరికింది. విప్పాను. ఆ కవర్‌లో ఓ ఇరవై ఇరవై రెండేళ్ల కుర్రవాడి ఫొటో. ఆశ్చర్యం వేసింది, అతని అందం చూసి. బుగ్గమీద నల్లటి మచ్చ — 'బ్యూటీ స్పాట్'. సుమన రహస్యానికి నవ్వు వచ్చింది. పెట్టేశాను మళ్లా.

* * * *

పెళ్లయిపోయింది. నేను వెళ్లిపోతూ అడి గాను సుమనను, ఆ ఫొటో గురించి.

"చూశావా?"

"అవును. చెప్పు."

"ఎంత తప్పు! అన్నా, నీతప్పు కాదులే. చలం గారు అన్నట్టుగా ఆడదానికి 'దాచుకోవడానికి' అని ప్రత్యేకించి ఏం స్థలం లేదుగా ఏ ఇంటో గూడా? నాదే తప్పు. తన శరీరమే తనది కానప్పుడు ఇంక దాచుకోవడానికి ఏం ఉంటుందిలే!" జాలిగా నవ్వింది.

తల దించుకున్నాను, నా నీచత్వాన్ని నేనే తిట్టుకుంటూ.

"సరే. నీ ప్రశ్న. అతను నాకు చాలాకాలం క్రితం మిత్రుడు. ఇందాకా చెప్పాను చూశావా పెళ్లికి ముందు? అట్లాంటి మిత్రుడు. నువ్వూ నాకు అట్లాంటి వాడివే. మా మహంతి నాకు బంధువు. అంతే. సరే. అతని సంగతి— ఒక డబ్బున్న ఆమెని పెళ్లిచేసుకున్నాడు. ఈనాడు బికారి. ఎక్కడికి పోయాడో! డిగ్రీకూడా పోయిం దిట! ఇప్పుడు మువ్వయ్యేళ్ల పైబడి— బికారై— హు—"

నాకంతా అద్భుతంగా తోచింది. చట్టున అన్నాను:

"అతని పేరు ఫణి అనుకుంటాను."

సుమన ఉలికిపడింది. "నువ్వెరుగుదువా!!" ఓ పెద్ద ప్రశ్నార్థకం, ఆమె మొహం

"ఆ— మా ఊళ్లో—" మాట తుంచేసి వచ్చేశాను, ఆ పెళ్లయిన సాయంత్రం.

* * * *

బస్ ఎక్కాను. నడుస్తున్నది. పని చూసుకొ వలసిన ఊళ్లు ఇంకా నాలుగు ఉన్నాయి. నేను గబ్బి మా ఊరికి టికెట్ కొన్నాను. కొద్ది దూరం వెళ్లింది. ఎవరో ఒ[illegible] చెయ్యి ఊపింది



గృహోన్ముఖి

చిత్రం—రాజు (గుంటూరు-1)

ఆపమన్నట్టు. బస్ ఆగింది. ఎక్కింది.

చాలా అందమైన వాళ్లను చూస్తే, చట్టున ఆ అందానికి నమస్కరించ బుద్ధవుతుంది నాకు. మెళ్లో పుస్తెల బొందు. నుదుట పెద్ద బొట్టు. సాదా చీర. నిరంతరం ఎటో దూరదూరాల్లో, ఏవో ఊహల్ని వెతికే కళ్లూ.

వచ్చి ఎదుట దూరంగా ఆడవాళ్ల సీట్లో కూర్చుంది. టికెట్ డబ్బు కండక్టర్ చేతిలో పెట్టి ఏదో చెప్పింది నెమ్మదిగా. అతను టికెట్ ఇచ్చాడు. మళ్లీ తల బయటికి తిప్పుకు కూచుంది.

విసురుగా ఊపిరి సలపకుండా మొహాన ఒత్తుకునే గాలిని పీల్చడం బస్సు ప్రయాణంలో ఒక అల్పమైన అనుభవం.

ఒకచిన్న ఊళ్లో ఒక్క క్షణం ఆగింది బస్సు. ఎవరో టక్ చేసుకున్న యువకుడు వచ్చి లోపలికి చూసి, "ఎక్కావా? రాలేవేమో అనుకున్నా. ఇవుగో పువ్వులు. అతన్ని అడిగానని చెప్పు." అని వెళ్లిపోయాడు. సంస్కారిలాగ ఉన్నాడు. చీకటిలో మొహం సరిగ్గా కనపడలేదు. అన్న గాబోలును! ఆమె నవ్వి, పొట్లం అందుకుంది. బస్సు బయల్దేరింది.

మా ఊళ్లో ఆగింది. రెండు వీధులు అవతల ఆమె దిగిపోయింది.

* * * *

ఒకసారి, రెండుసార్లూ కాదు, మా ఆచారికి చెబుత, లక్షసార్లు—"ఆ బ్రాకెట్ మానవయ్యా బాబూ" అని. వినడు. ఆశ పీకుతుందంటాడు. చివరికి ఒళ్లు మండి అన్నాను— "పీకుతుంది, పీకుతుంది. చివరికి నీనెత్తురు, కండల్ని సైతం పీకుతుంది" అని.

ఆరోజు హఠాత్తుగా కనిపించాడు బజార్లో. నన్ను కావలించుకుని అన్నాడు—"మూడూ, మూడు— చూడు నా తడాఖా. రేపటికి పాతిక వేలు."

చట్టున అన్నాను— "మళ్లీ ఆశ యెంత డబ్బు పీకింది?" మాట్లాడకండా క్రూరంగా చూశాడు. కోపం గావును!

మీ నిశ్చయాన్ని పునరుద్ఘాటించండి
జాతీయ రక్షణ కృషిలో పాల్గొనండి

పామాలీవ్ లవెండర్
హుందాగాను...అందముగాను...
వుండు మనోహరమగు సువాసన!




ఇవి యిప్పుడు మీకు పామాలీవ్
టాల్కులో లభించును. కొంచెము
పామాలీవ్ లవెండర్ మీ చర్మము
మీద చల్లుకొన్నచో, ఉత్తేజపరచే
సువాసన మీ చుట్టూ వెదజల్లును.
పామాలీవ్‌ను వాడి ఎల్లప్పుడూ
తాజాగాను, ఆహ్లాదముగాను వుండండి.

పామాలీవ్ డీలక్సు-17 విదేశీ సువాసనలుగల మిశ్రమము!

IPT. G. 6. TEL

# వేధించిన ప్రశ్న

"చూడు శాయీ. ఇదే ఆఖరు. ఇంక చస్తే ఆడను. రేపీపాటికి ఈ ఊర్నించి పోవడమో, ఉండడమో తేలాలి"— అన్నాడు.

"ఆ రెండోది అసంభవం. మొదటిది నిజం" అన్నాను.

"అయితే నేనీ ఊర్నించి పోవాల్సిందన్న మాట."

"శుభ్రంగా" అన్నాను. గుర్రుగా చూసి చక్కాపోయాడు.

లక్షలు వస్తుందంటాడు, చాలా ఆస్తి అందుకు ఖర్చుచేసి. లక్ష ఏగాన్సకూడా 'నీకు మాత్రం' రావంటాను నేను.

• • •

సరిగ్గా ఆ మర్నాడు నేను కాంప్‌కు బయల్దేరాను. ఆచారి వెర్రిమొహం వేసుకుని బజార్లో కనిపించాడు. నలభై ఏళ్ళు వచ్చి, ఇంకా ఆ నిశ్చలత్వం వదలడు కదా! నన్ను పట్టుకుని, "వీరాసామి ఇల్లిక్కడే. స్పెక్యులేషన్స్ చెబుతోంటాడు మాకు. చాలుగా దులిపి చక్కాపోదాం. రా" అని బలవంతాన నన్నూ లాక్కువెళ్లాడు.

ఆచారి కేకేశాడు. "వీరాసామీ!" సరిగ్గా ఇదే సమయంలో ఆరోజు నేను బస్సులో చూసినావిడ ఏదో బుట్ట పట్టుకు లోపలికి వెళ్లింది.

"ఎక్కడికి వెళ్లావ్ ఇంతసేపూ? ఆకలి మాడ్చేస్తోంది. తొరగా వొండిపడెయ్యి."

"పడకెళ్లాను—కూర కొనడానికెళ్లాను."

సంభాషణ తెగి ఆడగొంతు దూరంగా వెళ్లింది లోపలికి.

మాసిన గళ్లలుంగీ, మీద ఒక బనియన్ వేసుకుని వీరాసామి బయటికి వచ్చాడు.

వల్లబడిన చర్మం, నొక్కుకుపోయిన దవడలు, *కళ్లల్లో కొనల్లో ఎర్రజీరలు. కాని, కాని—* 'బ్యూటీ స్పాట్!!' నాకు ఊపిరి సలపలేదు. మొదట బస్‌లో చూసినామె ఆ యింట్లోకి వెళ్లడం షాక్ ఇచ్చింది. టక్కున నిర్మల స్ఫురించింది *వీరాసామిని చూడగానే. కాదు—* సుమన స్ఫురించింది. ఆనాడు "మా ఊళ్లో ఎరుగుదును" అని సుమన దగ్గర అబద్ధం ఆడిస్తే, ఈనాడు!!?

మా ఆచారి ఉక్రోషంగా దెబ్బలాడుతున్నాడు: "నువ్వు చెప్పిన నంబరు తప్పిపోయింది. అది హోలాండ్రెడ్ పీనుక్కి వచ్చింది. నీ ఈ సెద్దవ డబ్బుకి విలువలేదు" అని.

'అందమూ అంతే!— అదీ ఒక బ్లాక్ *మార్కెట్ చాన్సే!' నాలో నేను గొణుక్కుంటూ* మెట్లు దిగాను. మెదడు ఖాళీ అయిపోయింది.

'గొప్ప సౌందర్యానికి విలువ ఏమిటి?'— అని నిరంతరం నన్ను వేధించిన ప్రశ్న చివర ఆ 'ప్రశ్నార్థకం' పోయి, 'ఆశ్చర్యార్థకం' సమాధానం అయింది.

★